# సూర్య

నేటి దినపత్రిక

18వ

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,2 ఏప్రిల్ 2025 8 పేజీలు


## కూటమి ప్రభుత్వ పాలనలో
# శరవేగంతో గ్రామాల అభివృద్ధి

### శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు



**పాలకోడెరు,మేజర్‌న్యూస్** :కూటమి ప్రభుత్వం పాలనలో గ్రామాల అభివృద్ధి శరవేగంతో ముందుకు సాగుతోందని రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు పేర్కొన్నారు. మంగళవారం ఆయన పాలకోడేరు మండలంలోని విస్సాకోడేరు, గొరగనమూడి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేసారు. ఈ సందర్భంగా ఆర్ఆర్ఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంఅయిదేళ్లలో రోడ్లు కూడా వేయలేని దుస్థితికి దిగజారి పోయిందన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలకు నరకం చూపించింద న్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన

- తరువాయి 2లో..

## ఉపాధి హామీ పనులు
# ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





- 4.23 లక్షల మంది వేతనదారులకు వేతనాలు రూపంలో రూ. 312.57 కోట్లు చెల్లింపు..
- రానున్న మూడు నెలల్లో మరో 90 లక్షల పని దినాలు కల్పించాలనే లక్ష్యం..

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా 2024-25లో ఇంతవరకు కోటి 23 లక్షలు పనిదినాలు కల్పించామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వెల్లడించారు .మంగళవారం ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి పంచాయితీలో ఉపాధిహామీ పథకం పనులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 3.77 లక్షల జాబ్ కార్డులు ఉండగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో కోటీ 20 లక్షల పనిదినాలు కల్పించాలనే లక్ష్యంగా ఇంతవరకు కోటీ 23 లక్షల(103శాతం) పనిదినాల లక్ష్యాన్ని సాధించామన్నారు. ఇంతవరకు 4.23 లక్షల మంది వేతనదారులకు రూ. 312.57కోట్లు వేతనాలు చెల్లించామన్నారు. రానున్న మూడు నెలల్లో మరో 90 లక్షల పనిదినాలు కల్పించాలనే లక్ష్యంగాముందుకు వెళుతున్నామన్నారు. అందరికీ ఉపాధి కల్పించాల న్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. అదే విధంగా 2024-25 సంవత్సరంలో 206 కోట్ల రూపాయలతో రోడ్లు, తదితర మౌలిక సదపాయాలు కల్పించామన్నారు.భూగర్భజలాల అభివృద్ధికి గాను 5 వేల ఫారంపాండ్లు త్రవ్వాలని నిర్ణయించామన్నారు.ఈసందర్భంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంద్వారా తమ్మిలేరులో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీల దగ్గరకు వెళ్లి కలెక్టర్ వారి

- తరువాయి 2లో..



## మాధవాయిపాలెం రేవులో
# అధిక వసూళ్లు

### స్పందించిన అధికారులు

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** తూర్పు,పశ్చిమగోదావరి జిల్లాల మండల పరిషత్తుల ఆధీనంలో గల మాధవాయపాలెం ఫెర్రీలో రాకపోకలకు నిబంధనలకు వ్యతిరేకంగా వసూళ్లు ప్రారంభించారు. 2025౹ 26 సంవత్సరానికి పన్నులు వసూలు చేసుకునేందుకు ఇటీవల షీల్డ్ కం బహిరంగ వేలం పద్ధతిలో పాట నిర్వహించారు. ప్రతి ఏటా ఇరు జిల్లాల సమన్వయ కమిటీలు, అధికారులఆధ్వర్యంలో ఈపాట జరుగుతుంది. ఏప్రిల్ ఒకటో తేదీ నుండి మార్చి నెల ఆఖరు వరకు పాటదారులుపన్నువసూలు చేసుకుంటారు.మనిషికి20 రూపాయలు, టు వీలర్‌తోపాటు ప్రయాణిస్తే 35రూపాయలు వసూలు చేసుకోవాలి. శ్రీ విఘ్నేశ్వర సాండ్ క్వారీ, బోట్మెన్ లేబర్ కాంట్రాక్ట్ కోపరేటివ్ సొసైటీ ఈపాటను దక్కించుకుంది. పాటదారులు మొదటి రోజునే అనగామంగళవారం

- తరువాయి 2లో..

# మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

- వెయ్యి పెంచడానికి జగన్‌కు ఐదేళ్ల సమయం పట్టింది
- పెన్షన్లు అందించిన మంత్రి నిమ్మల రామానాయుడు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఒకేరోజున పెద్ద ఎత్తున ఫించన్ సొమ్ము పెంచి అందిస్తున్నారని రాష్ట్ర జల వనరుల అభివృద్ధిశాఖమంత్రి డాక్టర్ నిమ్మల రామా నాయుడు అన్నారు.పాలకొల్లు పట్టణ 31వ వార్డు వడలవానిపేటలో మంగళవారం వృద్ధులు, దివ్యాంగు లు, వితంతువులకు ఆయన ఫించన్ సొమ్మును అందజేశారు.చిన్నపాటి పాడైనఉంటున్న ఓ వృద్ధురాలి ఇంటికివెళ్లి డబ్బులు అందించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. టిడ్కో ఇల్లు మంజూరైనా ఇవ్వలేదని ఆమె తెలపగా గత ఐదేళ్లలో జగన్ ఒక్క ఇంటిని ఇవ్వకపోగా అరబస్త సిమెంట్,రూపాయి పని చేయ లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిం దని,ఇల్లు సుందరవణంగా తయారవుతున్నాయని, త్వరలోనే అందించే ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వృద్ధురాలికి పండ్లు ఇవ్వడంతో పాటు స్వయంగా తినిపించి దీవించమంటూ మంత్రి రామానాయుడు పాదాభివందనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి రామా నాయుడు

- తరువాయి 2లో..

## సామాజిక పింఛన్లు
# సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రత్యేక అధికారి సూర్య కుమారి,జిల్లా కలెక్టర్ నాగరాణి





భీమవరం,మేజర్ స్యూస్: ట్రాన్స్ జెండర్స్ సామాజిక పింఛన్లను సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వం కల్పిస్తున అవకాశాలతో మెరుగైన జీవనాన్ని కొనసా గించాలని మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖలప్రభుత్వ కార్యదర్శి,పశ్చిమ గోదావరి జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి అన్నారు. మంగళవారంభీమవరంపట్టణం దుర్గా పురం,పాలకోడేరు మండలం గొల్లల కోడేరు గ్రామాల్లో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొని లబ్ధిదారులకుపెన్షన్లనుఅందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఏ.సూర్యకుమారి పెన్షనర్లతో పేరుపేరునా మాట్లాడుతూ వారి యోగ క్షేమాలను, కుటుంబ వివరాలు,చదువుకుంటున్నవారి వివరాలు, ఏమేమి పనులు చేస్తున్నారు, స్వయం సహాయక సంఘాల గ్రూపులలో సభ్యులుగా ఉన్నారా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.తొలుత భీమవరం పట్టణం దుర్గాపురంలో

- తరువాయి 2లో..

# ఎస్‌హెచ్‌జి సభ్యుల వారీగా ఋణ ప్రణాళికల కోసం సర్వే



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మండలంలోని స్వయం సహాయక సంఘాల సభ్యుల వారీగా, వాస్తవిక అంచనాలను పరిగణన లోనికి తీసుకుని, వార్షిక ఋణ,జీవనోపాదుల ప్రణాళిక నమోదు కోసం సర్వే కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు. వెలుగు ఏపిఎం రత్నకుమారి తెలిపారు. ఈ మేరకు ఖచ్చితమైన డేటా సేకరించడం కోసం ఎంపిక చేసిన ఎన్యుమరేటర్లకు ఒకరోజు శిక్షణాకార్యక్రమం వెలుగు కార్యాలయంలో మంగళవారం ప్రారంభమైందన్నారు. దీనిలో భాగంగా ఎన్యుమరేటర్లుగా అర్హత ప్రాతిపదికన ఎంపికైన 207 మందిలో ఎంపిక చేసినవారికి ఒకరోజు శిక్షణా తరగతులను నిర్వహిస్తామన్నారు. ఈ తరహా తరగతులు నాలుగు రోజులపాటు 4 విడతలగా నిర్వహిస్తామన్నారు. వీరు ఆరు రోజుల వ్యవధిలోగా మండల పరిధిలో గల 1755 స్వయం సహాయక సంఘాలకు చెందిన 18,102 సభ్యుల వివరాలు సేకరిస్తారని తెలిపారు. మంగళవారం శిక్షణా తరగతులను ప్రారంభించిన ఏపిఎం. మాట్లాడుతూ సంఘ సభ్యులే వారి కుటుంబ అవసరాలకు, జీవనోపాధుల కొరకు ఋణ ప్రణాళికను తయారు చేసుకోవడం ద్వారా. వచ్చే ఆర్థిక సంవత్సరంలో అవసరమైన సమయాల్లో ఋణాలను పొందవచ్చునన్నారు. సర్వే కార్యక్రమాలు ఈనెల 9వ తేదీ లోగా పూర్తిచేసి వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని కోరారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సనల్‌గా సిసిలు నిర్మలా కుమారి ,రేఖ, అకౌంటెంట్ సావిత్రి వ్యవహరించారు.

# కూటమి ప్రభుత్వం బీసీ రక్షణ చట్టం చేయాలి






**- నందమూరి గరువు జాతరలో బీసీ యువకుడి హత్య**

**భీమవరం,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం మండలం నందమూరి గరువు గ్రామంలో కోట సత్తెమ్మ తల్లి జాతరలో చోటుచేసుకున్న ఘర్షణలో గౌడ యువకుడు కాసాని రాజేష్ (17) అగ్రకులాల దాడిలో మృతి చెందాడని బీసీ సంఘాల నేతలు భీమవరం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం (కెసన శంకర్రావు కమిటీ) రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యమ మురళి గౌడ్ మాట్లాడుతూ, బీసీల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. గతంలో చెరుకు పల్లి మండలం రాజోలులో విద్యార్థి అమర్నాథ్ గౌడ్ హత్య ఘటనలో అప్పటి వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల రక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు.గతంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ మేము అధికారంలోకి వస్తే బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చాయి. అయితే, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా, ఇప్పటికీ ఆ హామీ అమలు కాలేదు. దాని ఫలితంగా మరో బీసీ యువకుడు కాసాని రాజేష్ ప్రాణాలు కోల్పోయాడు," అని బీసీ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్న భీమవరం నియోజకవర్గంలో జనసేన కార్యకర్తలు మరణించిన యువకుడి పై గుండెల మీద గుద్ది దాడికి పాల్పడ్డారని బీసీ సంఘాల నేతలు మండిపడ్డారు. వెంటనే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాసాని రాజేష్ కుటుంబాన్ని పరామర్శించి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి రూ.50 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. బీసీలపై కొనసాగుతున్న దాడులను అడ్డుకోవడానికి ప్రభుత్వం తక్షణమే బీసీ రక్షణ చట్టాన్ని అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. అలాగే, అగ్రకులాల దాడులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ట్రెజరర్ కుక్కల రాంప్రసాద్, అడ్వకేట్ మోర్ల వెంకటకృష్ణ పాల్గొన్నారు.

# వర్క్ ఫ్రమ్ హెూం సర్వే యుద్ధప్రాతిపధికన పూర్తి చెయ్యాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో 18 ఏళ్ల నుంచి 50 ఏళ్లలోపు వయస్సు ఉండి ఆధునిక సాంకేతిక అంశాలపై అవగాహన విద్యార్హత కలిగిన వారికి వర్క్ ఫ్రమ్ హెూం ద్వారా మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చేపట్టిన సర్వేను యుద్ధప్రాతిపధికన పూర్తిచెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి డిఎల్ డివోలు, యంపిడివోలు, తదితరులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ లో వర్క్ ఫ్రమ్ హెూం సర్వే, జిఎస్ డబ్ల్యూఎస్‌కు సంబంధించి వివిధ అంశాలపై కలెక్టర్ వెట్రిసెల్వి సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వర్క్ ఫ్రమ్ హెూం లక్ష్యాలు పూర్తిచెయ్యని మండలాలు బుధవారం కల్లా పూర్తిచెయ్యాలని ఆదేశించారు. ఈ విషయంలో డిఎల్ డివోలు, యంపిడివోలు క్షేత్రస్థాయిలో పర్యటించి వర్క్ ఫ్రమ్ హెూం సర్వే యుద్ధప్రాతిపదికపై పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జడ్పీ సీఈఓ భీమేశ్వరరావు ను కలెక్టర్ ఆదేశించారు.ఎంప్లాయిస్ మిస్సింగ్, హౌస్ ఇమేజెస్, జియో కో-ఆర్డినేట్స్, నాన్ రెసిడెన్సీఆఫ్ ఏపి, డెత్ మార్క్ సిటిజన్స్, లెదర్ ఆర్టిజల్స్ సర్వే, ఏపిసేవా సర్వీసెస్ చార్జీస్ పెండింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి డ్రైవ్ మోడ్ లో పెండింగ్ పూర్తిచేయాలని ఆదేశించారు.

# సామాజిక పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలి

మొదటిపేజి తరువాయి

ట్రాన్స్ జెండర్‌కు పెన్షన్ అందజేస్తున్న సందర్భంలో ట్రాన్స్ జెండర్ సర్టిఫికెట్ ఉందా, మీరు ఏం పని చేస్తున్నారు అడుగుతూ ప్రభుత్వం అందజేస్తున్నసామాజిక పింఛను సద్వినియోగం చేసుకొని, అదనపు ఆదాయంగా సంఘంలో గౌరవప్రదమైన పనులను చేస్తూ జీవనాన్ని గడపాలని సూచించారు. యాచక వృత్తిని ఇక మీదట కొనసాగించవద్దని సున్నితంగా మందలించారు .మానసిక వికలాంగత్వంతో బాధపడుతున్న యువకు డును ఆప్యాయంగా పలకరిస్తూ ఆహ్లాదపరిచారు. కిడ్నీ వ్యాధితో డయాలసిస్ చేయించుకున్న మహిళతో ఆరోగ్యవిషయమై ఆరాతీశారు.అనంతరం పాల కోడేరు మండలం గొల్లల కోడేరు గ్రామంలో పింఛన్లు పంపిణీ చేస్తున్నసందర్భంలోమహిళలతో మాట్లాడుతూ ఏంపనులు చేస్తున్నారు. పింఛన్ల మొత్తాన్ని ఎలా సద్విని చేసుకుంటున్నారు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ 1నఎన్టీఆర్ భద్రతా పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం రూ.96.87కోట్లు విడుదల చేయడం జరిగిందని, వీటిని 2,25,718 మంది లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. పెన్షన్ల పంపిణీ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆత్మీయ పలకరింపు వాయిస్ వినిపించిన తర్వాతనే లబ్ధిదారులకు పెన్షన్లు అందించాలన్నారు. ఈ సందర్భంలో డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, డి ఆర్ డీ ఏ ఏపీవో పెన్షన్స్ మురళీకృష్ణ, సచివాలయ సిబ్బంది, రెవెన్యూ,మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో శరవేగంతో గ్రామాల అభివృద్ధి

మొదటిపేజి తరువాయి

పది నెలలోనే గ్రామాల అభివృదే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. రఘురామకృష్ణంరాజు ఎంపీగా వున్నప్పుడు మంజూరు చేసిన రు.13 లక్షల నిధులతో పెద్దపేటలోని సిసి రోడ్ నిర్మాణానికి, మండల పరిషత్ నిధుల నుంచి మంజూరు అయిన రు.5 లక్షలనిధులతో సిసి రోడ్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.అలాగే ఎన్ఆర్‌జి ఏస్ నుంచి మంజూరు అయినా 10 లక్షల నిధులతో కొత్త కాలనిలో నిర్మించిన సిసి.రోడ్లకు ప్రారంభోత్సవం చేశారని తెలిపారు ఈసందర్భంగా రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ వుండి శాసన సభ్యులు రఘు రామరాజు కృష్ణరాజు కి గ్రామ సర్పంచ్ శివాజీ రాజు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసై నికులు,బి జె పి కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మొదటిపేజి తరువాయి

సమస్యలు తెలుసుకున్నారు. ఉపాధిహామీ కూలీలు వారి పనిచేసిన దానికి సకాలంలో వారి ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి లేనిదీ ఆరాతీశారు.అదేవిధంగా కూలీల హాజరు పట్టిక పనిప్రదేశంలో త్రాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుని పనిచేసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత ఉపాధిహామీ పదకం సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, డ్వామా పిడి కె.వెంకట సుబ్బారావు, తహశీల్దారు శ్రీనివాసరావు, దెందులూరు నియోజవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు కె.రఘురామయ్య తదితరులు ఉన్నారు.

# మాధవాయిపాలెం రేవులో అధిక వసూళ్లు

మొదటిపేజి తరువాయి

ఐదు రూపాయలు పెంచి వ్యక్తితో పాటుటూ వీలర్‌కు 40రూపాయలు వసూళ్లు ప్రారంభిం చారు. ఉదయం నుండి ఇలాగే జరుగుతుండటంతో పలువురు ప్రయాణికులు స్థానిక ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు.వెంటనే ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణంరాజు ఫెర్రీవద్దకుచేరుకుని నిర్వా హకులను నిలదీశారు.చిల్లర సమస్య రావడంతో వ్యక్తితో పాటు 40రూపాయలు తీసుకుంటున్నామని,ఎంపీడీవోకి తెలిపారు. అధికారులఅనుమతిలేకుండా, ఎలారేట్లు పెంచుకుంటారని ఎంపీడీవో నిర్వాహకులపై మండిపడ్డారు.

దీంతో ప్రభుత్వం నిర్దేశించిన రేట్లకే ప్రయాణికులను చేరవేస్తున్నారు.ఎంపీడీవో జీవీఎస్ రామకృష్ణం రాజు సిబ్బంది అక్కడే ఉండి పర్యవేక్షించారు.

# మాట నిలబెట్టుకున్న చంద్రబాబు

మొదటిపేజి తరువాయి

మాట్లాడుతూ వృద్ధులు,వితంతువులకు రూ.3వేలు నుంచి 4వేలుకు, దివ్యాంగులకు 3 వేలు నుంచి 6 వేలుకు, మంచం మీద ఉన్న వారికి 5 వేలు నుంచి 10 వేలు, 15 వేలు చొప్పున పెంచి అందిస్తున్నామన్నారు.జగన్కు వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని పనిచేసే ప్రభుత్వానికి , పనిచేయని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. నాడు జగన్ రంగుల మీద పెట్టిన శ్రద్ధ వృద్ధులు వితంతువులు దివ్యాంగులపై పెట్టలేదు అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ సారధి, టిడిపి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బొంతు తిరుమలరావు,ఊటల నాగేంద్ర, సబ్బితి వెంకట రెడ్డి, కిలారి రామారావు, పోతుల ఉమా శంకర్, చిప్పాడా ఋషి,రాణి, మజ్జి అప్పల నాయుడు, మజ్జి సన్యాసి రావు, ధనని ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే,అంబేద్కర్ జయంతుల సందర్బంగా వివిధ పోటీలు




ఏలూరు,మేజర్ న్యూస్ : జ్యోతిరావు పూలే 198వ జయంతి, బిఆర్ అంబేద్కర్134వ జయంతి పురస్కరించుకొని పోటీలు. మాట్లాడటం కార్యక్రమం బ్రోచర్ ఆవిష్కరణ మంగళవారం గురువారం ఉదయం నిర్వాహక కమిటీలు ప్రతినిధులు ఏర్పాటు చేశారు. పవర్‌పేట లోని అన్ని భవనం నందు ఏర్పాటుచేసిన బ్రోచరావిష్కరణ కార్యక్రమంలో ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు,కార్యక్రమ కోకన్వీనర్లు జి.రాంబాబు జి.నీలిమ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, బాలోత్సవం కమిటీ ప్రతినిధులు కేశ్రావణకుమారి ,కే జనని, దేవరకొండ లలిత, ఎం సాయి సిద్ధార్థ, డి విజ్ఞాన్ పాల్గొన్నారు.దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి సమాజంలో పూలే అంబేద్కర్లు చేసిన కృషిని విస్తృతంగా ప్రచారం చేయడం కోసం ఏలూరులో ఉన్నటువంటి వివిధ సంఘాలు చేపట్టిన కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ 13వ తేదీన సర్ సిఆర్ రెడ్డి బీఈడీ కాలేజీలో మధ్యాహ్నం 2-30 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు జరిగే కార్యక్రమం అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నిర్వాహక కమిటీ కో కన్వీనర్ జి రాంబాబు ( రిటైర్డ్ లోకో పైలట్) మాట్లాడుతూ 13వ తేదీ కార్యక్రమం వివరాలు తెలిపారు. ఉపన్యాసం పోటీ 4నిమిషలు.- హై స్కూల్ పిల్లలు :జ్యోతిరావుపూలే,బిఆర్ అంబేద్కర్ ఎవరుకాలేజీ విద్యార్థులు అంబేద్కరిజం అంటే ఏమిటి టీచర్లు, లెక్చరర్స్, పెద్దలు (యువజనులు). పూలే,అంబేద్కర్‌ల ఆలోచనా విధానం..నేటి ప్రాధాన్యత గురించి మాట్లాడించడం జరుగుతుందన్నారు మాట్లాడిన వారిలో ప్రతి కేటగిరీలో బెస్ట్ చొప్పున బహుమతులుగా మెమెంటో, రాజ్యాంగం సంకలనం. ప్రశంసాపత్రం అందజేస్తామని పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశాంత పుత్రం ఇస్తామన్నారు. ఆసక్తి గల వారు తమ పేర్లు 10 తేదీ సాయంత్రంలోగా 9441975257, 9515027023, 9490098559లలో ఏదో ఒక నెంబర్‌కు వాట్సాప్ ద్వారా నమోదు నమోదు చేసుకోవాలని కోరారు. కో కన్వీనర్ జి.నీలిమ( టీచర్‌వ్యాఖ్యాత) మాట్లాడుతూ 13వ తేదీ మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు గాయనీ గాయకులచే సావిత్రిబాయి పూలే అంబేద్కర్ గురించిన ప్రబోధాత్మక సందేశాత్మక పాటలు కళా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం కమిటీ సభ్యులు ఎస్ కస్తూరి రావ్,దేవరకొండ లలిత మాట్లాడారు.

## శ్రీ మావులేటి మధుసూదన్ రాజు ఫౌండేషన్ సేవలు అభినందనీయం



భీమడోలు,మేజర్ న్యూస్ : గ్రామ పరిధిలోని పేదలకు ప్రతినెల బియ్యంతో పాటు పౌష్టికాహారం అందజేస్తున్న గుండుగొలను శ్రీ మావులేటి మధుసూదన్ రాజు ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు. ఫౌండేషన్ సభ్యులు సోమరాజుతోపాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, ఫౌండేషన్ తాము సంవత్సరాల వారిగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా పేదలకు ప్రతినెలా నిత్యవసరాలు పంపిణీ చేయడంతో పాటు, అనుకోని ఇబ్బందులు ఏర్పడినప్పుడు ప్రజలను ఆదుకునే క్రమంలో కరోనా సమయంలో మందులు, పౌష్టికాహారం పంపిణీ, వైద్య సేవలను వైద్య ప్రముఖుల ద్వారా అందజేయుట. పేద విద్యార్థులకు బస్సు పాస్ ల పంపిణీ, విద్యా వ్యాప్తికి కృషి చేయుట వంటి ఇతర కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. ఇదే క్రమంలో తాజాగా ప్రతి నెల బియ్యం తీసుకుంటున్న లబ్ధిదారుల్లో ఎవరైనా చనిపోతే, ఆ కుటుంబాన్ని ఆదుకునే క్రమంలో రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేయటం ఇతరులకు ఆదర్శప్రాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రముఖులు కొండా గంగరాజు కుమార్, జి కృష్ణమూర్తి, మాజీ ఎంపిపి. కొండబాబు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## తొలిరోజు సాయంత్రం 6 గంటల కల్లా 93.22 శాతం పింఛన్లు పంపిణీ



ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ తొలిరోజైన మంగళవారం సాయంత్రం 6. గంటల సమయానికి 93.22 శాతం పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్, డిఆర్‌డిఎ అధికారుల పర్యవేక్షణలో సచివాలయాల సిబ్బంది పింఛన్ల పంపిణీని ఉదయం 7 గంటల నుంచే ప్రారంభించారు. ఏలూరు జిల్లాలో 2,60,195 మంది లబ్ధిదారులు ఉండగా, రూ.113.14 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి డీఆర్‌డీఏ అధికారుల నివేదికల ప్రకారం జిల్లాలో 2,42,548మందికి (93.22 శాతం) రూ.105.25 కోట్లు అందజేశారు. ఇంకా కేవలం 19,068మందికి మాత్రమే పింఛన్ల పంపిణీ జరగాల్సి ఉంది. మంగళవారం ఉదయం 7 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించిన గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది సాయంత్రం 6 గంటల సమయానికి లబ్దిదారుల ఇంటికి వెళ్లి రూ.105.25 కోట్ల రూపాయలను నేరుగా ఫించన్లు పంపిణీ చేశారు.

కొందరు లబ్ధిదారులు ఇళ్లల్లో లేకపోవడం, ఇతరత్రా కారణాలతో అందుబాటులో లేకపోవడం వల్ల మిగిలిన పింఛన్లు ఏప్రిల్ 2వ తేదీ సాయంత్రంలోగా మిగిలిన అందుబాటులో ఉన్న పించను దారులు అందరికి పింఛన్లు అందజేసి నూరు శాతం పించను పంపిణి చేస్తామని డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.విజయరాజు తెలిపారు.

## ధర్మాజీగూడెంలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

లింగపాలెం,మేజర్ న్యూస్: లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో పేకాట స్థావరంపై ధర్మాజీగూడెం ఎస్ఐ వెంకన్న మెరుపు దాడిచేశారు.ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రూ.14,500 నగదు స్వాదినం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.

## కలిదిండిలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ



కైకలూరు,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని వేగంగా అమలు చేస్తున్నారు. ఇచ్చిన ఆదేశాలు మేరకు లబ్ధిదారుల ఇంటికే వెళ్లి నేరుగా పెన్షన్లు పంపిణీ చేయడం ప్రారంభించారు. కలిదిండి గ్రామంలో ఒకటవ వార్డు ,ఆదర్శనగర్‌లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పెన్షన్లు నేరుగా లబ్ధిదారులకి పంపిణీ చేస్తున్నాందీనిద్వారా ముఖ్యంగా అంగవైకల్యం, వృద్ధులు నిరుపేదల సహాయ అనేక వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సానా సతీష్, ఎండి రహమతుల్లా,ఎండి ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు అందించిన 'దేశం' నేత 'కొల్లు'



నర్సాపురం,మేజర్‌న్యూస్: పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ మంగళవారం తెల్లవారు జాము నుండి ప్రారంభించారు. సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది. స్థానిక ఎనిమిదో వార్డులో తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు పలువురు లబ్ధిదారులకు పెన్షన్ లు అందించారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.కామినేని



కైకలూరు,మేజర్‌న్యూస్: కలిదిండిమండలం కొండంగి గ్రామంలో ఏర్పాటు చేసిన సంక్షేమసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ రక్తదానం చేయటం ప్రాణదానంతో సమానమని ఇలాంటి కార్యక్రమాలు చేయటం అభినందనీయమని తెలిపారు.అనంతరం మండలంలో కొండంగి, మట్టగుంట, మరియు పెద్దలంక గ్రామాలలో నరేగా నిధులు ద్వారా మంజూరైనా సీసీ రోడ్లను ప్రారంభించారు.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత ప్రభుత్వం లాగా ఒక పధకానికి కేటాయించిన నిధులను మరొక పధకానికి మల్లించకుండా నిధులు దుర్వినియోగం చెయ్యకుండా ప్రతి పధకం అవలంబిస్తూ అభివృద్ధి పదంలో పరుగులు తీపిస్తున్నాము.అడిగిన వెంటనే నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట చలపతిరావును,ఆదర్శంగా తీసుకోవాలి



ఏలూరు,మేజర్ న్యూస్ : రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (పబ్లిక్ హెల్త్) వల్లూరి వెంకట చలపతిరావు ఆశయాలను, ఆయన చేసిన విశిష్ట సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు ఉద్యోగ సిబ్బందికి పిలుపునిచ్చారు. వల్లూరి వెంకట చలపతిరావు 23 వ వర్ధంతిని స్థానిక ఆర్ ఆర్ పేట ఎస్ ఆర్ టూ లో మంగళవారంతో ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యూనియన్ కోశాధికారి బి నారాయణరావు అధ్యక్షత వహించారు. ముందుగా చలపతిరావు చిత్రపటానికి అప్పలరాజు,మాజీ కౌన్సిలర్ చిలుకూరి రమేష్ కుమార్ యూనియన్ నాయకులు బి నారాయణరావు, మధ్యాహ్నపు దుర్గారావు, ఎస్ఎంవి సుబ్బారావు, సిహెచ్ హరినాథ్ బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అప్పలరాజు, రమేష్ కుమార్ మాట్లాడుతూ చలపతి రావు మున్సిపాలిటీలో పని చేస్తున్న సందర్భంలో ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగ, సిబ్బందికి సంబంధించి ఏ సమస్య అయినా సామరస్యంగా పరిష్కరించి ఉద్యోగ, సిబ్బందికి అండగా ఉండేవారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ ఈ తాతబాబు,ఏఈ అరుణ్ దేవ్ కుమార్ యూనియన్ నాయకులు నారా శీను, జె ప్రసాద్,డి వెంకటేశ్వర రావు, కందుల శ్రీనివాస్, డిఅప్పారావు, జి రవి,వి శివ, సిహెచ్ ఏసుబాబు,జి ప్రసాద్, పివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు కార్మికులకు తగిన వేతనాలు చెల్లించాలి : ఎమ్మెల్యే చింతమనేని



పెదవేగి,మేజర్ న్యూస్ : ప్రైవేటు రంగాల నిర్వాహకులు తమ కార్మికులకు తగిన వేతనాలు చెల్లించాలనీ - శ్రమ దోపిడీ చేస్తే కూటమి ప్రభుత్వం సహించదని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం పలువురు కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు,ప్రజలు ఎమ్మెల్యే ప్రభాకర్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వినతులు స్వీకరించి సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పలువురు యాదవ సంఘం నాయకులు ఎమ్మెల్యేని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. బుధవారం ఉదయం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరగనున్న యాదవ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకారం మహోత్సవానికి ఎమ్మెల్యేని ఆహ్వానిస్తూ పుష్పగుచ్చాలని అందించారు. అనంతరం కలపరు టోల్ ప్లాజా సహా హైవే విభాగాల్లో పనిచేస్తున్న పలువురు కార్మికులు ఎమ్మెల్యేని కలిసి తమకు వేతనాల విషయంలో సంస్థ మేనేజ్మెంట్ నుంచి ఎన్నో అవస్థలు ఎదుర్కొంటున్నామని, తమ సమస్యల పరిష్కరించేలా సహకరించాల ని కోరారు. వెంటనే స్పందించిన చింతమనేని కార్మిక శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. కార్మికుల శ్రమకు తగిన వేతనాలను అందించేలా ఆయా సంస్థలు అందించే విషయంలో ప్రభుత్వ అధికారులు కార్మిక శాఖ అధికారులు చొరవ చూపాలని కోరారు.

## మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : చైతన్య ఎమర్జెన్సీ హాస్పిటల్, విజయవాడ కామినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జువ్వలపాలెం 16వ వార్డు ఐదుగుళ్ళ సెంటర్ నూకాలమ్మ గుడి వద్ద ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఈ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. పాలూరి వెంకటేశ్వరరావు,కోమటి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ వై.నిశ్చల్,డాక్టర్ బి.దివ్యశ్రీ,డాక్టర్ ఎ.వర్ధన్, డాక్టర్ ఏ నరేంద్ర కుమార్ తదితర వైద్య బృందం ఈ మెగా వైద్య శిబిరంలో సేవలందించారు. గుండె సంబంధ వ్యాధులతో పాటు, ఆయాసం,ఉబ్బసం ,శ్వాస కోస వ్యాధులు , బిపి , పక్షవాతం ,దీర్ఘకాలిక వ్యాధులకు ఈ శిబిరంలో పరీక్షలు జరిపారు. బీపీ,షుగర్,ఈసీజీ ,ఉచిత సేవలందించారు. ఉచితంగా మందుల అందించారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ పాలూరి కుటుంబ సభ్యులు పేదల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. చైతన్య ఎమర్జెన్సీ హాస్పిటల్ సేవలను అభినందించారు. మారుమూల ప్రాంతాల్లో , స్లమ్ ఏరియాలలో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పాలూరి వెంకటేశ్వరరావు ,జనసేన జువ్వలపాలెం ఇంచార్జి పాలూరి నాగ బలుసులరావు (బూరయ్య) ,మైలవరపు రాజేంద్రప్రసాద్ , చైతన్య ఎమర్జెన్సీ హాస్పటల్ నిర్వాహకులు కోమటి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లింగపాలెంలో పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణం



లింగపాలెం,మేజర్న్యూస్: లింగపాలెం మండల కేంద్రమైన లింగపాలెం గ్రామపంచాయతీలో పశువులకు త్రాగునీటి దాహార్తిని తీర్చేందుకు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించబోవు పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణాన్ని గ్రామ సర్పంచ్ టి.హేమలత తో కలిసి స్థానిక ఎంపీడీవో కే వాణి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వాణి మాట్లాడుతూ పశువులకు య దాహార్తిని తీర్చేందుకు ఈ తొట్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏపీవో జెడ్ .వరలక్ష్మి, మండల విస్తరణాధికారి జెఎం రత్నకుమార్, మండల రైతు అధ్యక్షులు మోరంపూడి మల్లికార్జునరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతిన రాధా కృష్ణ, కూ టమి నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి





ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా నెలవారి పింఛన్ల పథకంలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఏలూరు రూరల్ మండలం మాదేపల్లిలో పర్యటించి స్వయంగా లబ్దిదారులకు పింఛన్లు అందించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వము మీకు అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎన్టీఆర్ భరోసా లబ్దిదారులకు తెలిపారు. కొంతమందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా లబ్దిదారులకు పెన్షన్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో మాట్లాడారు. ప్రతి నెల సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా లేదా అంటూ ఆరా తీశారు. ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందిస్తున్నట్లు కలెక్టర్కు లబ్దిదారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వృద్ధాప్యం, వితంతు, చేనేత, కల్లుగీత కార్మికులు,

ఒంటరి మహిళలకు, మత్స్యకారులకు, హెచ్ఐవీ వ్యాధి గ్రస్తులకు, చర్మకారులకు, హిజ్రాలకు,డప్పు కళాకారులకు రూ.4 వేలు పింఛన్ ఇస్తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,60,195 మంది లబ్దిదారులకు సుమారు రూ.113.14 కోట్లు పంపిణీకి చర్యలు చేపట్టగా మంగళవారం మధ్యాహ్నం నాటికే 2,27,108 మందికి రూ.98.51 కోట్లు (సుమారు 87 శాతం) పెన్షన్ల పంపిణీ పూర్తి చేశారన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో అచ్యుత అంబరీష్, డ్వామా పిడి సుబ్బారావు,తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**- జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు**





విజయవాడ / ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయవాడ లోని ఆర్టీసీ కార్యాలయంలో మంగళవారం జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడుతో పలువురు ఆర్టీసీ అధికారులు, ఆర్టీసీ ఎన్.ఎమ్.యూ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు చిన్న చిన్న కేసులకు కూడా అక్రమ సస్పెన్షన్లను రిమూవ్లను ఆర్టీసీ ఉన్నతాధి . కారులు విధిస్తున్నారని, వాటి నుండి ఆర్టీసీ ఉద్యోగులను కాపాడాలని, 1/2019 సర్క్యులర్ నీ విధిగా అమలు పరిచే విధంగా తగిన చర్యలు తీసుకోవలసిందిగా జోనల్ చైర్మన్ ను వారు కోరారు. అంతేకాకుండా ఏ.ఏ.ఎస్ ఇంక్రిమెంట్లు సకాలంలో కలిసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వారి నుంచి వినతులు స్వీకరించిన జోనల్ చైర్మన్ వెంటనే పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. జోనల్ చైర్మన్ ను కలిసిన వారిలో సింగ్ సొల్యూషన్ ప్రాజెక్టు శ్రీధర్, నేషనల్ మజ్దూర్ యూనియన్ జోనల్ సెక్రటరీ రామకృష్ణ,రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస రాజు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజేష్ కుమార్ ఉన్నారు.

## అట్టహాసంగా సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



ముదినేపల్లి,మేజర్న్యూస్ : మండలంలోని శ్రీహరిపురం శివారు స్తంభం చెరువు గ్రామంలో సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు ఎన్డీఏ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసి చైర్మన్ లింగమనేని భాను ప్రసాద్ , జనసేన మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకయ్య , రెడ్డి జగన్మోహనరావు, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయం



కైకలూరు,మేజర్ న్యూస్, సామాజిక భద్రతే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో నూతనంగా మంజూరైనవితంతు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాస రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం కూటమి ప్రభుత్వం ఏర్పడగానే వృద్ధాప్య, వితంతు పింఛన్లను 4వేలు కు పెంచి వికలాంగులకు 6వేలు చేసిందన్నారు. పింఛన్ తీసుకునే భర్త చనిపోతే భార్యకు పెన్షన్ రావడానికి నెలల తరబడి నిరీక్షించవలసి వచ్చేదని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల భర్త చనిపోయిన తర్వాత నెల నుండే భార్యకు పింఛన్ వచ్చే విధంగా ఏర్పాటు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల పింఛన్దారులందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, అంద్రాజు దుర్గారావు, కోపనాతి వెంకటేశ్వరరావు, ఒడుగు గణపతి,కోకా తాతయ్య, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, పంచాయితీ కార్యదర్శి గంగా శంకర్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమంత్ ఫిషరీస్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



పెదవేగి, మేజర్‌న్యూస్: భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలి. ఐఎఫ్టియు అనుబంధ ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రెసిడెంట్ బద్దా వెంకట్రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కూచింపూడి సెంటర్లో ఐ ఎఫ్ టి యు అనుబంధ ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బాడి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశమునకు అధ్యక్షులుగా పెద్ది శెట్టి గంగరాజు వహించగా ఐ ఎఫ్ టి యు అనుబంధ ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రెసిడెంట్ బద్దా వెంకట్రావు మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికులకు పరిపాలనలో లేనప్పుడు అనేక హామీలు ఇచ్చినారు. కుటమి ప్రభుత్వం పాలనలోకి ప్రవేశించినతరువాత భవనిర్మాణ కార్మికుల కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారు. పని లేక ఉపాధి లేక వారి ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. లేబర్ ఆఫీసులో దరఖాస్తు చేసుకున్న క్లెయిమ్స్ ను వచ్చే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వాలు వారి అవసరాల కోసం భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమం బోర్డు నుండి అప్పుగా తీసుకున్న వేల కోట్ల నగదును తిరిగి సంక్షేమ బోర్డులో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. పై విషయాలపై తక్షణం పరిష్కార దిశగా ఆలోచిస్తారని కోరుచున్నాము, కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ఆలోచన చేయాలని లేనిచో మా ఆందోళన కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయ రవి, గంగిరెడ్డి గంగాధర్, పెద్ది శెట్టి శివ, శ్రీను, చిట్టూరి కొండబాబు, రామాంజనేయం గణేష్, ఆర్ వెంకన్న, పామర్తి కిట్టు, పెద్దిశెట్టి నాగు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసిత కుటుంబాలకు అండగా ఉంటాం : సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ



పోలవరం,మేజర్‌న్యూస్ :పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా ఉంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. మండలంలోని వేలేరుపాడు, సుద్దగుంపు, జగన్నాధపురం, మల్లారం, భూదేవిపేట, రామవరం, ఇప్పలగుంపు తదితర గ్రామాల్లో సీపీఐ శత జయంతి వేడుకల్లో భాగంగా ప్రచార జాత రెండో రోజు మంగళవారం కొనసాగింది. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితుల త్యాగాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి అన్ని విధాలా అండగా ఉండాలన్నారు. ఆధారాలున్న ప్రతి కుటుంబానికి నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ముంపుకు గురవుతున్న గ్రామాలన్నిటిని పునరావస ప్రాంతాలకు తరలించాలన్నారు. అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ అనర్హులుగా పేర్కొన్న నిర్వాసితులకు ప్యాకేజీ అందించాలన్నారు. మిగులు భూములను ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు.ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు సీపీఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
అనేక ఏళ్లుగా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ఎం డి మునీర్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్య, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి వసంతరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, బాడిశ రాము,శివకుమార్, కురిమల వెంకటేశ్వర్లు, పిట్టావీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిగ్,ప్లాట్ ఫారం వర్కర్స్‌ను ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదుకు ప్రత్యేక డ్రైవ్

ఏలూరు,మేజర్‌న్యూస్:కార్మిక శాఖ కమీషనరు,ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారి ఆదేశముల ననుసరించి జిల్లాలోని గిగ్ వర్కర్స్,ప్లాట్ ఫారం వర్కర్స్ మొదలైన వారిని ఈ శ్రమ్ పోర్టల్ నందు నమోదు చేయడానికి మంగళవారం నుండి ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరిగిందని ఏలూరు ఉప కార్మిక కమీషనర్ పి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సదరు కార్మికులు ఈ శ్రం పోర్టల్‌లో ఏ విధంగా నమోదు చేసుకోవలెనో తెలియజెస్తూ స్థానిక రిలాక్స్ హోటల్ ' నందు గిగ్ వర్కర్స్ మరియు ప్లాట్ ఫారం వర్కర్స్ నకు మరియు హొటల్స్ యాజమాన్యాలకు అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.

ఈ-శ్రం పోర్టల్ నందు నమోదు చేసుకొనుటకుగాను గిగ్ వర్కర్స్ మరియు ప్లాట్ ఫారం వర్కర్స్‌కు సంబంధించి వారి ఆధార్ నెంబర్, పాన్ నెంబర్‌మరియు ఆధార్‌కు అనుసంధానమైన ఫోన్‌నెంబర్ కలిగి ఉండాలన్నారు.కార్మికుల వయస్సు 16 నుండి 59 సంవత్సరముల మధ్య ఉండవలెనన్నారు. ఉభయ గోదావరి జిల్లాలనందు సుమారుగా 800 మంది గిగ్ వర్కర్స్, ప్లాట్‌ఫారం వర్కర్స్‌కు జమోటో,స్విగ్గి, రాపిడో,ఓలో,ఊబర్ వీరందరు కూడా ఆక్టివ్‌గా వున్నారని అంచనా వుందని,కాబట్టి వీరందరినీ ఈ-శ్రమ పోర్టల్ నందు నమోదు చేసుకోవల్సినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.వీరందరూ ఎక్కడైతే ఎక్కువగా ఉంటారో అక్కడ ప్రచారం నిర్వహించటం జరుగుతుందని, ఈ నమోదు ప్రక్రియసెల్ఫ్ రిజిస్ట్రేషన్, సిఎస్‌సి సెంటర్లు గ్రామ,వార్డ్, సచివాలయంల నందు చేసుకొనవచ్చని శ్రీనివాస్ తెలియజేసారు.

# ధాన్యం,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవండి

### - క్వింటాల్‌కు రూ.500లు బోనస్ ఇవ్వాలి




ఏలూరు,మేజర్‌న్యూస్ : ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలని, ధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం ఏలూరు అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆసంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యల ను చర్చించి తీర్మానాలు ఆమోదించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ రబీ ధాన్యం మాసూళ్లు ప్రారంభం అయ్యిందని, మొక్కజొన్న పంట కల్లాల్లో ఉందని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే తెరవాలని కోరారు. వేసవికాలంలో పంట వెంటనే ఆరుదలకు వస్తుందని కాబట్టి రైతులకు గోనెసంచులు ఇచ్చికొనుగోలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేంద్రం మద్దతు ధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో మూడవ ఆయిల్ ఫెడ్ కర్మాగారానికి శంకుస్థాపన చేసినా మన రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం చలనం లేకపోవడం బాధాకరమన్నారు. పైగా పెదవేగి లోని ఏకైక ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలని ప్రయత్నాలు చేయడం అన్యాయమన్నారు. పక్క రాష్ట్రాన్ని చూసైనా కనీసం పెదవేగిలో ఉన్న పాత ఆయిల్ ఫెడ్ కర్మాగారం స్థానంలో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణానికి నిధులు కేటాయించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కోన శ్రీనివాసరావు, గుండపనేని సురేష్,వి.రామారావు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకం ద్వారా గంధం బోసు పిల్లలకు విద్యనందిస్తాం

### ఐసిడిఎస్ సిడిపిఓ తులసి వెల్లడి



జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: ఇటీవల అకాల మరణం చెందిన గంధం బోసు, శాంతి కుమారి పిల్లలకు ప్రధానమంత్రి మిషన్ వాత్సల్య పథకం ద్వారా విద్య అందించనున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ తులసి పేర్కొన్నారు. మంగళవారం తాటకులగూడెం గ్రామంలో గంధం బోసు నివాసానికి వెళ్లి వారి పిల్లలతో మాట్లాడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం ద్వారా తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రతినెల రూ.4 వేలు జాయింట్ అకౌంట్ ద్వారా బ్యాంకుకు జమ చేస్తారు. అంతేకాకుండా వారి కోరుకున్న పాం శాలలో విద్య అందించేలా స్త్రీ శిశు సంక్షేమ శాఖ బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు మిషన్ వాత్సల్య పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గంధం బోసు శాంత కుమారి అకాలమృతి చెందటం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వీరితోపాటు ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ దేవమ్మ, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ఎన్‌సిసి బెస్ట్ సీనియర్ క్యాడెట్‌గా షణ్ముఖ సత్య ఎన్నిక



భీమడోలు,మేజర్‌న్యూస్ : భీమడోలు శ్రీ వెంకటేశ్వర జూనియర్,డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బి.షణ్ముఖ సత్య 2024-25 సంవత్సరానికి 19(ఎ) బెటాలియన్ ఎన్సిసి ఏలూరు యూనిట్ బెస్ట్ సీనియర్ క్యాడెట్‌గా ఎన్నికయ్యారని,కళాశాల ప్రిన్సిపాల్ బొమ్ము రవికుమార్ తెలిపారు. 19(ఎ) బెటాలియన్ పరిధిలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలు వస్తాయన్నారు. ఈ మేరకు సంబంధిత పత్రాలను ఏలూరులో ఎన్సిసి కమాండ్ అధికారి అమిత్ పాండే చేతుల మీదుగా షణ్ముఖ సత్య స్వీకరించారు .కళాశాలలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేకక ార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో షణ్ముఖ సత్య అభినందన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్సిసి విద్యా ర్థులలో క్రమశిక్షణ,దేశభక్తి నాయకత్వ లక్షణాలను పెంపొంది స్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాలకు చెందిన ఎన్సిసి విభాగం కెప్టెన్ శివ శంకర్ పాల్గొన్నారు.

## ఎలీషా బ్లైండ్ హోమ్‌ను సందర్శించిన న్యాయ సేవాధికారి



ఏలూరు,మేజర్ న్యూస్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి-కం- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ (ఎఫ్.ఏ.సి) ఎం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ స్థానిక వెంకటాపురంలోని ఎలీషా బ్లైండ్ హోమ్‌ను సందర్శించారు. వసతి గృహం నందు విద్యార్థులకు అందుతున్న వసతులు,రక్షణ,వైద్య సదుపాయాల పైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా రావలసిన పథకాలలోగాని మరి ఏ ఇతర సౌకర్యాల పైన సమస్య ఏర్పడిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని, అలాగే వారి వ్యక్తిగత సమస్యలు గానీ కుటుంబ సమస్యలు గానీ ఉన్న ఎడల ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.న్యాయ సలహాలను పొందటానికి 15100 టోల్ ఫ్రీ నెంబరు ఉపయోగించు కోవాలని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో హొమ్‌మేనేజర్‌రాజశేఖర్ పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలు మన్నికలో నాణ్యతలో మేటి





భీమవరం,మేజర్‌న్యూస్ : భీమవరం ఆనంద ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన చేనేత వస్త్ర ప్రదర్శన,అమ్మకములను మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు,పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు అన్ని స్టాల్స్ ను సందర్శించి వాటి తయారీ, మన్నిక, ప్రాంతం,ధర తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో చేనేతదారులను ప్రోత్సహించేందుక శాసనసభ్యులు ఒక చీరను కొనుగోలు చేసి రూ.8 వేలు నగదును చెల్లించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చేనేత వస్త్రాలు ధరించడం వల్ల హుందాతనంతో పాటు, మంచి ఆరోగ్యం చేకూరుతుందన్నారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున మొట్టమొదటిగా పెద్ద ఎత్తున చేనేత వస్త్ర ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రదర్శన ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 6 వరకు కొనసాగుతుందని, ఉదయం 10 నుండి రాత్రి 9 వరకు ఎగ్జిబిషన్ తెరిచి ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ - 39, తెలంగాణ - 6, బీహార్ - 4, వెస్ట్ బెంగాల్ - 3,ఉత్తరప్రదేశ్ -2, మధ్యప్రదేశ్ -2,జమ్మూ అండ్ కాశ్మీర్ - 3,జార?ండ్ -1 మొత్తం 60 స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని 35 చేనేత రకాల ఉత్పత్తులను ఓడిఓపి ఉత్పత్తులుగా గుర్తించడంజరిగిందన్నారు. ఉప్పాడజమధాని చీరలు, మంగళగిరి, వెంకటగిరి, ధర్మవరం, సిల్క్ చీరలు,పావడలు భౌగోళిక గుర్తింపు పొందాయన్నారు. శాసనసభ్యులు,పిఎసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లా ప్రజలు అన్ని ప్రాంతాల చేనేతలను ఒకే చోట పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన పురాతన సాంప్రదాయ చేనేత కళాకృతులను,హస్తకళా ఉత్పత్తులను ప్రత్యక్షంగా నిలబెట్టడానికి కృషి చేస్తున్న చేనేత కార్మికులను ఆదుకోవాలని శాసనసభ్యులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ కె.కన్నబాబు, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కె.అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో భోజన నాణ్యతపై ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ



**భీమవరం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న భోజన నాణ్యతను పశ్చిమగోదావరి జిల్లా గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ సుందర్ రామిరెడ్డి అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో అందిస్తున్న భోజనం రోగులకు పోషక విలువలు సమృద్ధిగా ఉందా లేదా అన్నది ఆయన స్వయంగా పరీక్షించారు. రోగులతో మాట్లాడి అందుతున్న భోజనం గురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కమిషన్ ఆఫ్ ది ఫుడ్ సేఫ్టీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్యశ్రీ అమలవుతున్న ప్రైవేటు ఆసుపత్రుల్లో డైట్ కాంట్రాక్టర్లు అందిస్తున్న భోజనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. భోజనం నాణ్యతలో ఎక్కడైనా లోపం కనపడితే, తక్షణమే వాటిని స్టేట్ ఫుడ్ లేబొరేటరీ నాచారానికి పంపించి పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పరీక్ష ఫలితాల ఆధారంగా డైట్ కాంట్రాక్టర్లకు తగిన సూచనలు అందజేస్తామన్నారు.

## డిప్యూటీ స్పీకర్ రఘు రామకు రేషన్ డీలర్ల సమస్యలు



**పాలకోడెరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణంరాజు మంగళవారం విస్సాకోడేరు వచ్చిన సందర్భంగా ఆయనను కలిసిన స్థానిక రేషన్ డీలర్ చినబాబు డీలర్ల సమస్యలపై విన్నవించారు. మా రేషన్ షాపులు మాకు ఇప్పించండి. వాహనాల ద్వారా పంపిణి చేయడంతో తాము ఇతర సరుకులు పంపిణి చేయడానికి వీలు లేకుండా పోయిందని,దాంతో తాము రాష్ట్రంలో వున్న 29,500 మంది డీలర్స్ కుటుంబాలు చాలీ చాలని ఆదాయంతో బతుకు తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దానికి స్పందించిన,ఆర్ఆర్ఆర్ ఇదే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తుందని, త్వరలో మంచి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పశువుల తొట్టెల నిర్మాణానికి పొలసానిపల్లిలో శంకుస్థాపన



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** పొలసానిపల్లి గ్రామ పరిధిలో వేసవి ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు తీసుకున్న విధంగానే, అపార పశు సంపద గల గ్రామంలో పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నట్లు సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన తెలిపారు. గ్రామ పరిధిలో 174 ఆవులు, 3084 గేదెలు, 23 69 మేకలు, 1,111 గొర్రెలు తో పాటు ఇతర జీవులు ఉన్నాయి. పశువుల విషయానికొస్తే వేసవి నేపథ్యంలో చెరువులు ఎండిపోయాయి. ఈ క్రమంలో మేతకు వచ్చే, ఇళ్లకు వెళ్లే పశువులు ,మూగ జీవులు తాగునీటి కోసం ఇబ్బందులు పడటం సర్పంచి దృష్టికి వచ్చింది. దీనిపై స్పందించిన సర్పంచ్ విషయాన్ని శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు తో పాటు,ఉపాధి హామీ భీమడోలు పి.ఓ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి దృష్టికి తెచ్చారు. మండలంలోని చెట్టున్న పాడు, పాతూరు,భోగాపురం, భీమడోలు,పొలసానిపల్లిలో రెండేసి వంతున పశువుల తాగునీటి తొట్టెల నిర్మాణాలు అవసరం అవుతాయని,నివేదిక ఇచ్చారు. ఉపాధి హామీ పథకం భీమడోలు పిఓ ఒక్కొక్క తొట్టి నిర్మాణానికి రూ.30వేల ఉపాధి హామీ నిధులు కేటాయించారు. పొలసానపల్లి గ్రామ సర్పంచ్ గ్రామంలో పశువులు ఎక్కువగా రాకపోకలు సాగించే 2 కీలకమైన ప్రాంతాలలో తొట్టెల నిర్మాణానికి ముందుకు వచ్చారు. సర్పంచ్ తొట్టెల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి యు.జయ రామకృష్ణ,ఉపాధి హామీ పథకం గ్రామ సహాయకులు నాగరాజులను కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్దిరాజు పాల్గొన్నారు.

## ఏలూరు 5వ డివిజన్‌లో పెన్షన్ల పంపిణీ : 'దాసరి'



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఆదేశం మేరకు స్థానిక 5వ డివిజన్లో సచివాలయ సిబ్బంది,నాయకులతో కలిసి శాస్త్రి కాలనీ,నాగేంద్ర కాలనీ, తోటకూర దిబ్బ 129 ,130, 131, బూత్ ల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,ఎపి మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు పాల్గొన్నారు. ఉదయం 8 గంటలకే 99 శాతం పంపిణీ చేశారు. అనంతరం దాసరి మాట్లాడుతూ డయాలసిస్ పేషెంట్లకు రూ.10వేలు, వికలాంగులకు 6వేలు,వృద్ధులకు 4వేలు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నేటికీ 13 నెలలు పూర్తి చేసుకోవటం జరిగింది. ఇంటింటికి పంపిణీ చేస్తున్న సందర్భంలో ప్రతి నెల ఒకటో తారీకు పండగ వాతావరణంలా వారి ముఖాలలో ఆనందం వెల్లు విరుస్తుందని అన్నారు. పెన్షన్లు మాత్రం టెన్షన్‌గా 1వ తేదీన పంపిణీ చేస్తున్నామని, సెలవు అయితే నెలాఖరున ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని, పించన్ తీసుకున్న ప్రతి కుటుంబంలో చంద్రబాబు నాయుడు ఒక పెద్ద కుమారునిగా వారు అభినందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పరసా రాంబాబు ,పెదకంశెట్టి దాలరాజు, కంపా విటల్ ,మావూరి గంగాధర్ రావు, కృష్ణ ,పరసా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డికి మాదిగల పట్ల వివక్షత తగదు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై జగన్ తన వైఖరిని స్పష్టంగా చెప్పాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పసుపులేటి చిన్నబాబు, పలువురు జిల్లా నేతలు డిమాండ్ చేశారు. ఎఎంసిలో మంగళవారం జరిగిన జిల్లా ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డా.వైయస్ఆర్ ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ఇస్తానని ప్రకటించారని అయితే జగన్ అధికారం చేపట్టాక మాదిగలను దోషులుగా చూశారని చెప్పారు. శాసనమండలి చైర్మన్ మోసెన్ రాజు కూడా ఎస్సీ వర్గీకరణ పై స్పష్టమైన వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణ మాదిగను విమర్శించే స్థాయి వీరికి లేదని స్పష్టం చేశారు. జగన్ పక్కన ఉండే చెంచా గాళ్లు సైతం కృష్ణ మాదిగను విమర్శించడం హాస్యస్పదంగా ఉందన్నారు. జగన్ వైఖరి స్పష్టంగా చెప్పకపోతే వచ్చే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా రావని జోస్యం చెప్పారు. గతంలో జగన్ ఎంపీగా ఉండగా ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా మాట్లాడారని అయితే సీఎం అయ్యాక ఆయన మాదిగలను చులకనగా చూశారని చెప్పారు. వివిధ నియోజకవర్గాల నేతలు వలివెల పైడయ్య,యార్లగడ్డ రత్నం రాజు, కాటూరి సువర్ణ రాజు,పసుపులేటి నందబాబు,ఉండవల్లి శేఖర్, పాల్గొన్నారు.

## 2,3 తేదీల్లో స్వయం ఉపాధి సోపాన పథకం

**పాలకోడెరు,మేజర్ న్యూస్ :** స్వయం ఉపాధి సోఫాన పథకం కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 2,3 తేదీల్లో బుధ,గురు వారాల్లో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని పాలకోడేరు ఎంపిడిఓ రెడ్డియ్య తెలిపారు. రెండవ తేది ఉదయం 11 గంటలకు విస్సాకోడేరు అభ్యర్థులకు,3వ తేది మధ్యాహ్నం 2 గంటలకు వేంద్ర, వేంద్ర అగ్రహారం గ్రామాల్లోని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపిడిఓ తెలిపారు.

# మావుళ్ళమ్మను దర్శించుకున్న జిల్లా ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్





**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్యకుమారి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో కలిసి భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానాన్ని మంగళవారం సందర్శించారు. తొలుత ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి మంగళ వాయిద్యాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి అంతరాలయానికి తోడుకొని వెళ్లారు. ప్రధాన అర్చకులు శ్రీనివాసరావు జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థాన్నిఅందజేశారు.అనంతరం ఆలయఆశీర్వచన మండపము నందు జిల్లా ప్రత్యేక అధికారి ఎ.సూర్య కుమారి,జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిలను ఆసీనులను చేసి వేదపండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలను, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. తొలుత వీరు ఇరువురు విజ్ఞేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసరావు, వేద పండితులు, దేవాలయం సిబ్బంది నల్లా లోకనాదం, దేవాలయం ఇన్స్పెక్టర్ యు.రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ :** ప్రతినెలా 1వ తేదీన లబ్ధిదారుల ఇళ్లకే నేరుగా వెళ్లి పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా శ్రీనివాసపురం గ్రామంలో సచివాలయం సిబ్బంది,స్థానిక టిడిపి నేతలతో కలిసి పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా 1వ తేదీన ఒకేసారి 4వేల రూపాయలు పెన్షన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం టీడీపీ కూటమి ప్రభుత్వం అని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా ఆయనే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఇస్తున్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, పేదరికం నిర్మూలన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమము కూడా ఉగాది సందర్భంగా ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు పొల్నాటి సత్యనారాయణ, రాగాని శ్రీను, తాళ్లూరి వెంకటేశ్వరరావు, పొల్నాటి చినబాబు, ఎలికే ప్రసాద్, బందారు వెంకట్రావు,రాగాని రామకృష్ణ, చెల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సర్వీసులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ నాయకర్



**నరసాపురం,మేజర్న్యూస్ :** నరసాపురం డిపో నుండి విజయవాడ, నరసాపురం డిపో నుండి ఉదయగిరి డిపోలకు 2 నూతన బస్సులను రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, టిడిపి ఇన్చార్జ్ పోత్తూరి రామరాజులు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. మంగళవారం జరిగినఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్టీసీ ప్రయాణం సురక్షితమన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్ సుబ్బన్న రెడ్డి, కోటిపల్లి సురేష్, వలవల నాని ,బందెల రవీంద్ర, గంటా కృష్ణ , పోలిశెట్టి సాంబ,తోట అరుణ, బొమ్మిడి కృష్ణకుమారి , కొప్పాడ కృష్ణవేణి,భారతి సురేష్ ఆర్టీసీ సిబ్బంది నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే పేదల అభివృద్ధి

- పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చంటి,అప్పల నాయుడు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. స్థానిక 19వ డివిజన్లోని ఎన్టీఆర్ కాలనీలో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి,ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తో కలిసి పాల్గొన్నారు. ఈ డివిజన్లోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్లు అందజేయడంతో వారి కళ్లల్లో ఆనందం వ్యక్తమైంది. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ పండగ వాతావరణం లో కొనసాగింది. ఉదయం 6 గంటల నుండి ప్రజా ప్రతినిధులు, అధికారులు, పెన్షన్ల పంపిణీలో నిమగ్నమయ్యారు.. లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడంతో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు.. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే కూటమి ప్రభుత్వంలో పేదలకు మంచి జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు.. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పెన్షన్ పెంపు హామీని నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని వారు పేర్కొన్నారు. తొలుత మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.. ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏలూరు నగరంలో పింఛన్ల పంపిణీ పండగ వాతావరణంలో జరుగుతుందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెంచిన పింఛన్ మొత్తాలను లబ్ధిదారులకు అందజేయడంతో వారంతా కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, కమిషనర్ ఎ. భానుప్రతాప్, పిఠ బి మహాలక్ష్మి,కో- ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, కార్పొరేటర్ యర్రంశెట్టి నాగబాబు, జనసేన క్లస్టర్ ఇంచార్జీ వీరంకి పండు, జనసేన నాయకులు ములికి శ్రీను,రాపర్తి సూర్యనారాయణ, చెక్కవరపు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు,కూన అనసూయ,వివిధ హోదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు

- ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. ఏలూరు 19వ డివిజన్ ఎన్టీఆర్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చంటి దృష్టికి స్థానికులు పలు సమస్యలను తీసుకువచ్చారు. మెయిన్ డ్రైన్పై కల్వర్టులు విరిగిపోవడంతో అటుగా ప్రయాణాలు చేసే సమయాల్లో ఇబ్బందులెదుర వుతున్నాయని, డ్రైనేజీ పూడుకు పోవడంతో మురుగునీరు పారుదలకు ఆటంకం కలిగి అపారిశుద్ధ్య వాతావరణం నెలకొంటుందని తెలిపారు. దీంతోపాటూ మంచినీటి సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. ఆయా సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే బడేటి చంటి, తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎ.భానుప్రతాప్ను అక్కడికక్కడే ఆదేశించారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే చంటికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఏపిఎస్ ఆర్టీసి విజయవాడ జోన్ – 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏలూరు ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో ఆసుపత్రికి ఏసీలు,కూలర్లు

- బహుకరించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ప్రజాసేవ పరమార్థం అన్నమాట నాటికి నూరు శాతం నిలబెడుతున్న గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు పలువురికి ఆదర్శప్రాయం. ప్రస్తుతం వేసవి దృష్ట్యా ప్రభుత్వ హాస్పిటల్లో తన సొంత నిధులతో ఏసీలు కూలర్లను ఏర్పాటు చేశారు. పేదల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సేవలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రోగులను కోరారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలలో వృద్ధులకు వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ,మండల అధికారులు,మండల కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేషనల్ ప్రతిభా పురస్కార్ అవార్డుకు ఎంపికైన హిందీ ఉపాధ్యాయురాలు భవాని



**కైకలూరు, మేజర్న్యూస్:** మండవల్లి చిన్న ఆగ్రహం గ్రామానికి చెందిన కిలాడి శ్రీనివాసరావు, జ్యోతిల కుమార్తె భవాని శ్రీ చైతన్య హై స్కూల్లో హిందీ టీచర్గా పని చేస్తున్నారు, ఏప్రిల్ 14 డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ప్రతిభా పురస్కార్ అవార్డు కి ఎంపికైనట్లు తెలియజేశారు, ఈ అవార్డు సదరన్ ప్రయివేటు టీచర్స్ లెక్చరర్ అసోసేషియన్ ఆధ్వర్యంలో ఎప్రిల్ 13న ప్రముఖులు చేతులమీదుగా పురస్కార అవార్డు అందుకోనున్నారు. ఈ సందర్భంగా శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు, రాజకీయ నాయకులు తదితరులు అభినందనలు తెలియజేశారు.